
# మరోసారి ఆ హీరోయిన్‌కు ఛాన్స్ ఇచ్చిన రవితేజ

మాస్ మహారాజ రవితేజ హిట్ కోసం చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ హిట్స్ మాత్రం పడటం లేదు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో స్వయంకృషితో స్టార్ హీరోగా ఎదిగిన వాళ్లలో మాస్ మహారాజా రవితేజ ఒకడు. కెరీర్ ప్రారంభంలో పలు సినిమాల్లో చిన్నా చితకా పాత్రలు పోషించిన అతను ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం సినిమాతో హీరోగా సూపర్ హిట్ అందుకున్నాడు. ఆ తర్వాత ఇడియట్, అమ్మానాన్నో తమిళ అమ్మాయి, ఖడ్గం, వెంకీ, భద్ర, విక్రమార్కుడు, కిక్ , శంభో శివ శంభో, బలుపు, పవర్, రాజా ది గ్రేట్ , క్రాక్ , వాల్తేర్ వీరయ్య లాంటి ఎన్నోబ్లాక్ బస్టర్ సినిమాల్లో నటించాడు. తన ఎనర్జిటిక్ యాక్టింగ్ తో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్నాడు. చివరిగా మాస్ జాతర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మంచి అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. మాస్ జాతర సినిమాకు మిక్స్ టాక్ వచ్చింది. దాంతో మరోసారి రవితేజ అభిమానులు నిరాశపడ్డారు. ఇక ఇప్పుడు మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. తిరుమల కిషోర్ దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు రవితేజ. ఇటీవలే ఈ సినిమా నుంచి టీజర్ ను విడుదల చేశారు. భర్త మహాశయములకు విజ్ఞప్తి అనే ఆసక్తికర టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కిస్తున్నాడు. ఇక ఈ సినిమాలో హీరోయిన్స్ గా ఆశికా రంగనాథ్, డింపుల్ హయతి హీరోయిన్ గా నటిస్తున్నారు. గతంలో దింపు హయతి రవితేజతో కలిసి ఇప్పటికే ఖిలాడీ సినిమాలో నటించింది. ఈ సినిమా ఫ్లాప్ టాక్ తెచ్చుకుంది. ఇక ఇప్పుడు మరోసారి డింపుల్ హయతి, రవితేజ కలిసి నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. మరి ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.



# కొత్త ఆధ్యాయం మొదలైంది

అనారోగ్యం ఇతర కారణాలతో సినిమాలకు గ్యాప్ ఇచ్చేసిన సమంత మళ్లీ ప్రొఫెషనల్ గా బిజీ అవుతోంది. వరుసగా సినిమాలకు సైన్ చేస్తోంది. అలాగే నిర్మాతగానూ బిజీ అవుతోంది. తన ప్రొడక్షన్ బ్యానర్ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పై ప్రొడక్షన్ నెం.2గా 'మా ఇంటి బంగారం'ను నిర్మిస్తోంది సామ్. ఇటీవలే ఈ సినిమా పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సినిమాలో సమంత, దిగంత్, గుల్షన్ దేవయ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సీనియర్ నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సమంత, రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరు నిర్మాతలుగా వ్యవహరించనున్నారు దీంతో పాటు బాలీవుడ్ లో రక్త బ్రహ్మాండ్ అనే వెబ్ సిరీస్ లో సామ్ యాక్ట్ చేస్తోంది. ఇదిలా ఉంటే ఓవైపు సినిమాలు చేస్తూన మరోవైపు బిజినెస్ రంగంలోనూ తన ట్యాలెంట్ చూపిస్తోందీ స్టార్ హీరోయిన్. ఇప్పటికే సాకీ అనే పేరుతో క్లాతింగ్ బిజినెస్ ను రన్ చేస్తోంది సామ్. అలాగే ఇటీవల పెర్ఫ్యూమ్ బిజినెస్ ని కూడా స్టార్ట్ చేసింది. అయితే దీని గురించి మాట్లా డుకుంటుండగానే మరో బిజినెస్ ప్రారంభించిందీ సామ్.తాజాగా ట్రూలీ. స్మా అనే పేరుతో మరో క్లాతింగ్ బిజినెస్ ప్రారంభించింది. ఇందుకు సంబంధించిన ఒక వీడియోని ఇన్ స్టా గ్రామ్ లో షేర్ చేసింది. దీనికి 'న్యూ చాప్టర్ బిగిన్స్' అంటూ క్రేజీ క్యాప్షన్ ఇచ్చింది. సమంత షేర్ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీనిని చూసిన సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు సామ్ కు ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు.



# వరుస హిట్లతో జోరు స్టార్ హీరో కొడుకుతో ప్రేమాయణం

తెలుగులో అత్యధిక క్రేజ్ సొంతం చేసుకున్న హీరోయిన్లలో ఆమె ఒకరు. టీనేజ్ లోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తక్కువ సమయంలోనే అందం, అభినయంతో కుర్రాళ్ల హృదయాలను కొల్లగొట్టింది. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో ఇండస్ట్రీలో బిజీగా ఉంటుంది. ఇంతకీ ఆమె ఎవరంటే..ఉంగరాల జుట్టు.. కట్టిపడేసే అందం.. టీనేజ్ లోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఇప్పుడు నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగు, తమిళంతోపాటు మలయాళంలోనూ వరుస హిట్స్ అందుకుంటూ ఫుల్ జోష్ మీదుంది. ఇంతకీ ఈ అమ్మడు ఎవరో తెలుసా.. తనే హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ఉంగరాల జుట్టు. కట్టిపడేసే అందం. టీనేజ్ లోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఇప్పుడు నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగు, తమిళంతో పాటు మలయాళంలోనూ వరుస హిట్స్ అందుకుంటూ ఫుల్ జోష్ మీదుంది. ఇంతకీ ఈ అమ్మడు ఎవరో తెలుసా.. తనే హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ అనుపమ పరమేశ్వరన్.. దక్షిణాదిలో అత్యధిక డిమాండ్ ఉన్న హీరోయిన్. ప్రేమమ్ సినిమాతో సినీరంగంలోకి తెరంగేట్రం చేసిన ఆమె.. ప్రస్తుతం వరుస సినిమాలతో అలరిస్తుంది. ఇటీవలే జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ, కిష్కంధపురి, పరదా చిత్రాలతో అలరించింది. అనుపమ పరమేశ్వరన్.. దక్షిణాదిలో అత్యధిక డిమాండ్ ఉన్న హీరోయిన్. ప్రేమమ్ సినిమాతో సినీరంగంలోకి తెరంగేట్రం చేసిన ఆమె.. ప్రస్తుతం వరుస సినిమాలతో అలరిస్తుంది. ఇటీవలే జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ, కిష్కంధపురి, పరదా చిత్రాలతో అలరించింది.ఈ ఏడాది వరుసగా హిట్స్ అందుకున్న అనుపమ.. మరోవైపు మరిన్ని అవకాశాలు అందుకుంటుంది. తమిళంలో ఆమె నటించిన బైసన్ చిత్రం భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో విక్రమ్ తనయుడు ధృవ్ విక్రమ్ హీరోగా నటించిన సంగతి తెలిసిందే.ఈ ఏడాది వరుసగా హిట్స్ అందుకున్న అనుపమ.. మరోవైపు మరిన్ని అవకాశాలు అందుకుంటుంది. తమిళంలో ఆమె నటించిన బైసన్ చిత్రం భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో విక్రమ్ తనయుడు ధృవ్ విక్రమ్ హీరోగా నటించిన సంగతి తెలిసిందే.అయితే కొన్నాళ్లుగా అనుపమ పేరు సోషల్ మీడియాలో వైరలవుతున్న సంగతి తెలిసిందే. కొన్ని రోజుల క్రితం ఆమె హీరో ధృవ్ విక్రమ్ తో ప్రేమలో పడిందనే ప్రచారం నడించింది. చాలా రోజులుగా వీరిద్దరు ప్రేమలో ఉన్నారని టాక్ రాగా.. ఇప్పటివరకు ఇద్దరు స్పందించలేదు. అయితే కొన్నాళ్లుగా అనుపమ పేరు సోషల్ మీడియాలో వైరలవుతున్న సంగతి తెలిసిందే. కొన్ని రోజుల క్రితం ఆమె హీరో ధృవ్ విక్రమ్ తో ప్రేమలో పడిందనే ప్రచారం నడించింది. చాలా రోజులుగా వీరిద్దరు ప్రేమలో ఉన్నారని టాక్ రాగా.. ఇప్పటివరకు ఇద్దరు స్పందించలేదు. ఇక ఇటీవలే మార్ఫింగ్ ఫోటోల బారిన పడింది అనుపమ. తమిళనాడుకు చెందిన ఓ 20 ఏళ్ల యువతి అనుపమ ఫోటోలను మార్ఫింగ్ చేసింది. తన పేరుతో నకిలీ ఖాతాలు ఓపెన్ చేసి తన ఫోటోస్, వీడియోస్ మార్ఫింగ్ చేయడంతో సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయి ంచింది. ఇక ఇటీవలే మార్ఫింగ్ ఫోటోల బారిన పడింది అనుపమ. తమిళనాడుకు చెందిన ఓ 20 ఏళ్ల యువతి అనుపమ ఫోటోలను మార్ఫింగ్ చేసింది. తన పేరుతో నకిలీ ఖాతాలు ఓపెన్ చేసి తన ఫోటోస్, వీడియోస్ మార్ఫింగ్ చేయడంతో సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది.



# అధికారిక ప్రకటన కోసం వెయిటింగ్

టాలీవుడ్ క్రేజీ జంట విజయ్ దేవరకొండ %-% రష్మిక మందన్న గత కొద్ది రోజులుగా వార్తలలో నిలుస్తున్నారు. ఈ జంట ప్రేమలో ఉన్నారన్న వార్తలు చాలాకాలంగా వినిపిస్తున్నా, ఇద్దరూ అధికారికంగా ఎప్పుడూ స్పందించలేదు. అయితే వారి సోషల్ మీడియా పోస్టులు, వెకేషన్ పిక్స్ ద్వారా పలుమార్లు హింట్స్ ఇచ్చారు. ఇటీవల ఈ జంట సైలెంట్‌గా నిశ్చితార్థం చేసుకున్నారని టాలీవుడ్‌లో జోరుగా ప్రచారం జరిగింది. నిశ్చితార్థం తర్వాత వీరిద్దరూ కలిసి పబ్లిక్‌గా కనిపించకపోవడంతో అభిమానులు ఎప్పుడు కలిసి కనిపిస్తారా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో నేడు రష్మిక నటించిన 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా సక్సెస్ మీట్‌కు విజయ్ దేవరకొండ గెస్ట్‌గా హాజరు కానున్నారని సమాచారం.అధికారికంగా ప్రకటించకపోయినా ఈ విషయం ఇప్పటికే టాలీవుడ్ వర్గాల్లో హల్‌చల్ సృష్టిస్తోంది. ఈవెంట్‌లో రష్మిక, విజయ్ ఒకే వేదికపై కనిపించడం ఖాయం అని చెప్పుకోవచ్చు. ఫ్యాన్స్ మాత్రం ఈ ఈవెంట్ కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. వీరు తమ నిశ్చితార్థం గురించి మాట్లాడతారని, లేక పెళ్లి తేదీపై ఏదైనా హింట్ ఇస్తారేమో అని నెటిజన్లు ఊహాగానాలు చేస్తున్నారు. ఇక ఈవెంట్‌లో రష్మిక %-% విజయ్ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే చాలు, ఆ ఫోటోలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవడం ఖాయం. టాలీవుడ్‌లో అత్యంత పాపులర్ కపుల్‌గా పేరొందిన ఈ జంట నుంచి ఫ్యాన్స్ ఇప్పుడు ఒక్క క్లిక్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చూడాలి మరి .. నేడు జరిగే ఈవెంట్‌లో రష్మిక %-% విజయ్ దేవరకొండ ఎలాంటి సర్ప్రైజ్ ఇస్తారో!ఇక రష్మిక నటించిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమా కథ విషయానికి వస్తే.. భూమా (రష్మిక మందన్న) పీజీ చేయడానికి హైదరాబాద్ లోని ఓ కాలేజ్ లో జాయిన్ అవుతుంది. అదే కాలేజ్ లో పీజీ చేయడానికి వచ్చిన విక్రమ్ (దీక్షిత్ శెట్టి) భుమాని చూసి ఇష్టపడతాడు. ఒక బలహీనమైన క్షణంలో భూమా కూడా విక్రమ్ ని ఇష్టపడుతుంది. విక్రమ్ కి జెలసీ, పోసిస్సివెన్స్ ఎక్కువ. తనది పాత కాలం మనస్తత్వం. విక్రమ్ తో రోజులు గడుపుతున్నకొద్దీ భూమాకి కొన్ని విషయాలు అర్థమౌతూవస్తుంటాయి. రిలేషన్షిప్ లో ఓ చిన్న బ్రేక్ కావాలని ఆడుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది? విక్రమ్ ఎలా రియాక్ట్ అయ్యాడు ? ఈ కథలో దుర్గా (అను ఇమ్మానుయేల్) ఏమిటి? చివరికి భూమా ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది మిగతా కథ.





# బీబీ రాజ్యంలో రచ్చ రచ్చ

బిగ్ బాస్ తెలుగు సీజన్ 9లో ఈ వారం టాస్కుల సమరం రసవత్తరంగా సాగుతోంది. ప్రతీ వారం ఏదో ఒక రచ్చతో హౌస్ కుదిపేసే బిగ్ బాస్ ఈసారి "బీబీ రాజ్యం" అనే కాన్సెప్ట్‌తో హౌస్ మూడ్ మార్చేశాడు. ఈ టాస్కులో ఇమ్మాన్యుయేల్ కెప్టెన్‌గా ఉండగా, రాజ్యానికి పవన్ కళ్యాణ్ రాజు, దివ్య, రీతూ మహారాణులు అయ్యారు. తనూజ, నిఖిల్, డీమాన్, సంజన కమాండర్లుగా ఎంపికవ్వగా, మిగతా సభ్యులు ప్రజలుగా ఉండేలా గేమ్ డిజైన్ చేశారు. టాస్కులకు విరామం ఇచ్చిన సమయంలో బిగ్ బాస్ రాజు, రాణీలకు ప్రజల సేవలు పొందే అవకాశం ఇచ్చాడు. ఈ అవకాశాన్ని దివ్య పూర్తిగా ఉపయోగించుకుంది. ఆమె ప్రజలతో విభిన్న సేవలు చేయించుకుంటూ హౌస్‌లో సరదా వాతావరణం సృష్టించింది. ఈ క్రమంలో భరణీతో హెడ్ మసాజ్ చేయించుకోవడం హౌస్‌లో హైలైట్‌గా మారింది. భరణీ తొలుత సిగ్గుపడ్డా, దివ్య వదల్లేదు. మసాజ్ చేయమంటే "గోకుతావేంటి?" అంటూ దివ్య ఇచ్చిన స్వీట్ వార్నింగ్ హౌస్‌లో నవ్వులు పూయించింది.తదుపరి టాస్కులో రీతూ సంచాలకురాలిగా ఉండగా, సంజనా మరియు రీతూ మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. తీవ్ర వాగ్వాదం తర్వాత సంజనా ఆ టాస్కులో ఓడిపోయింది. తన స్థానం కాపాడుకోవడానికి బిగ్ బాస్ సంజనకు "బిల్డ్ ఇట్ టు విన్ ఇట్" టాస్క్ ఇచ్చాడు. సంజనా పోటీదారుగా సుమన్ శెట్టిని ఎంచుకుంది. ఇద్దరూ బాక్సులతో టవర్ నిర్మించే ఈ టాస్కులో సుమన్ అద్భుతంగా ప్రదర్శించినా, పవన్ కళ్యాణ్ చివరికి సంజనను విన్నర్‌గా ప్రకటించాడు. అయితే ఈ నిర్ణయం హౌస్‌లో వివాదానికి దారి తీసింది.టవర్ ఫర్ఫెక్ట్‌గా ఉందా లేదా అనే అంశంపై హౌస్‌మెట్స్ చర్చించుకున్నారు. తనూజ "ముందే చెప్పలేదు" అంటూ వాదించగా, పవన్ కళ్యాణ్ గట్టిగా స్పందించాడు. "నీకు సగం సగం అర్థమైతే సగం సగం చెప్పకు!" అంటూ తనూజపై ఫైర్ అయ్యాడు. ఇద్దరి మధ్య ఘర్షణ పెరగడంతో హౌస్‌లో టెన్షన్ వాతావరణం నెలకొంది. అన్ని వాదనల తర్వాత కూడా పవన్ కళ్యాణ్ తన నిర్ణయాన్ని మార్చలేదు. సంజననే విన్నర్‌గా ప్రకటించాడు. దీంతో సంజన తన కమాండర్ స్థానం నిలబెట్టుకుంది. అయితే ఈ పరిణామాలపై హౌస్‌లో మిశ్రమ స్పందనలు వినిపిస్తున్నాయి.బిగ్ బాస్ హౌస్‌లో జరుగుతున్న ఈ పరిణామాలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.



# కాంతను లక్కీభాస్కర్‌తోపాటు షూట్ చేయాలనుకున్నాం కానీ



మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ కాంత ( సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోంది. రానా కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది దుల్కర్ సల్మాన్ టీం.కాంతను ముందుగా లక్కీభాస్కర్‌తోపాటు షూట్ చేయాలనుకున్నాం. ఫస్ట్ లుక్ టెస్ట్ పూర్తి చేసినప్పుడు ఇద్దరు డైరెక్టర్లు అక్కడే ఉన్నారు. ఇద్దరు డైరెక్టర్ల టీమ్స్ కూడా రెండు లుక్స్‌లో ఉన్న కామన్ థింగ్‌ను కనుగొనేందుకు ప్రయత్నించాయి. కాంతలో 80స్ పీరియాడిక్ లుక్‌లో మారిపోవాల్సి ఉంటుంది. మీరు ఈ రెండు లుక్స్ కూడా సరిపోల్చుకోవచ్చు. కాంతలో క్లీన్ షేవ్ లుక్‌లో కనిపించాల్సి రావడంతో అది సాధ్యం కాలేదు. కాంత ప్రొడక్షన్స్ పనుల్లో ఆలస్యం కూడా దీనికి ఒక కారణమంటూ చెప్పుకొచ్చాడు దుల్కర్ సల్మాన్.ఇండియన్ యాక్టర్, సినిమాటిక్ సింగర్‌గా పాపులర్ అయిన ఎంకే త్యాగరాజ భగవతార్ ప్రయాణం స్ఫూర్తిగా సాగే ఫిక్షనల్ క్రైం డ్రామా అని అన్నాడు దుల్కర్ సల్మాన్. అంతేకాదు కాంత సాధారణ పీరియాడిక్ డ్రామా కాదని.. మోడ్రన్ సినిమా చూసిన అనుభూతిని ఇస్తుందని చెప్పారు రానా, దుల్కర్ సల్మాన్.ఇప్పటికే కాంత మూవీ నుంచి చేసిన అమ్మాడివే సాంగ్, రేజ్ ఆఫ్ కాంత ట్రాక్ సినిమాలపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి. కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794